RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 457 గురువారం 05 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## యూపీహెచ్‌సీలకు అనారోగ్యం?



నాడి పట్టే నాథుడు లేక రోగుల అవస్థలు

కొన్ని కేంద్రాల్లో ఏఎన్ఎంలే డాక్టర్లు

వేధిస్తున్న మెడికల్ ఆఫీసర్ల కొరత

మూడురోజులకు ఒక్కో కేంద్రంలో అధికారుల విధులు

ఖాళీల భర్తీలో సర్కార్ నిర్లక్ష్యం

హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలో మొత్తం 85 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో కేవలం 45 మంది మెడికల్ అధికారులే ఉండటం గమనార్హం. ఎనిమిది నెలల కిందట జరిగిన బదిలీల్లో హైదరాబాద్ జిల్లాలోని 40 మంది మెడికల్ అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇక్కడి నుంచి బదిలీ చేసిన రాష్ట్ర సర్కార్ బదిలీ కారణంగా ఏర్పడ్డ ఖాళీలను నింపడంలో నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నది.ఈ కారణంగా ప్రస్తుతం ఒక్కో మెడికల్ అధికారి వారంలో మూడురోజులు విధులు నిర్వహిస్తున్న కేంద్రంలో, మరో మూడు రోజులు మెడికల్ అధికారి లేని సెంటర్‌కు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు.

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఆరోగ్యకేంద్రాలు అనారోగ్యానికి గురయ్యాయి. సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో వెనుకడుగు వేస్తున్నాయి. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(యూపీహెచ్‌సీ) అత్యంత కీలకమైన మెడికల్ అధికారి పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. నాడి పట్టే వైద్యులు లేక పేదలకు నానా అవస్థలు తప్పడం లేదు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నవారే అదనపు సెంటర్లలో వైద్యసేవలందిస్తున్నారు. మరికొన్ని కేంద్రాల్లో ఏఎన్ఎంలే చికిత్సనందిస్తుండటం గమనార్హం. పేదవాడికి జబ్బుచేస్తే వెంటనే గుర్తుకొచ్చేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే. కేసీఆర్ పాలనలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు బస్తీ దవాఖానలు సైతం ఏర్పాటు చేసి పేదవాడి ఇంటి ముందే ఉచిత వైద్యం చేరవేశారు. జిల్లాలోని బస్తీవాసులు, పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలకు బస్తీ దవాఖానలు,

మిగతా 2లో

## విజయోత్సవంలో విషాదం

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట..

11 మంది మృతి...33 మందికి గాయాలు

పలువురి పరిస్థితి విషమం



2

**మాదే తప్పు క్షమించండి..**

అభిమానులు భారీగా రావడంతో అదుపు చేయలేకపోయాం

కర్ణాటక ప్రభుత్వం క్షమాపణ

## చేతకాని తనానికి నిదర్శనం..

తొక్కిసలాట ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



2

### జనగణన, కులగణనకు

## నోటిఫికేషన్

2027 మార్చి 1నుంచి జనగణన

దానితోపాటే కులగణన

ప్రతికూల వాతావరణం ఉన్న చోట 2026 అక్టోబర్ 1 నుంచి

దీని ఆధారంగానే లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన

దక్షిణాది రాష్ట్రాలకు 26 సీట్లు మైనస్!

ఉత్తరాదిలో పెరగనున్న సీట్లు



2

జనగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తదుపరి దేశవ్యాప్త జనగణనను 2027 సంవత్సరంలో నిర్వహిస్తామని వెల్లడించింది. ఈసారి జనగణనతో పాటే తొలిసారిగా కులగణన కూడా నిర్వహిస్తామని తెలిపింది. బుధవారం విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లోనూ ఈవిషయాన్ని ప్రస్తావించింది. నోటిఫికేషన్ ప్రకారం, జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దీనికి సూచన తేదీగా 2027 మార్చి 1ని పరిగణించనున్నారు.అయితే లడఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుతో కప్పబడిన, సమకాలీకరించని ప్రాంతాల్లో ముందుగానే జనాభా గణనను నిర్వహిస్తారు. ఇలాంటి ప్రాంతాల్లో జనగణన నిర్వహణకు సూచన తేదీగా 2026 అక్టోబర్ 1ని నిర్ణయించారు. 2027లో కుల గణనతో పాటు జనగణన నిర్వహించే వివరాలతో 2025 జూన్ 16న అధికారిక గెజిట్‌ను భారత ప్రభుత్వం ప్రచురిస్తుందని తెలుస్తోంది.

## నేడే కేబినెట్ మీటింగ్

సీఎం అధ్యక్షతన కేబినెట్ మీటింగ్

పలు కీలక అంశాలపై చర్చించనున్న మంత్రులు

యువవికాసం లబ్ధిదారుల ఎంపికపై చర్చ

రైతు భరోసాపై సమీక్షించనున్న కేబినెట్



2

పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, వానాకాలం సాగు తదితర అంశాలపై కేబినెట్? చర్చించనుంది. రాజీవ్ యువ వికాసం పథకంలో ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావించగా, అంచనాలకు మించి సుమారు పదహారున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు కేటగిరి లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన ప్రారంభించాలని భావించినప్పటిక గందరగోళం తలెత్తే అవకాశం ఉన్నందున వాయిదా వేశారు.

## ఎన్నో అడ్డంకులు

రెండేళ్లుగా నత్తనడకన నిర్మాణ పనులు

వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య

ఫ్లైవోవర్ నిర్మాణానికి ఎన్నో అడ్డంకులు

నిర్మాణ స్థలంలో కనిపించని సూచికలు, బారికేడ్లు

**హైదరాబాద్, జూన్ 4,** మియాపూర్ నుండి బొల్లారం వరకు పెరుగుతున్న ట్రాఫిక్‌ను తగ్గించడానికిహైదరాబాద్‌లోని బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతూ ఉంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఉన్నాయి. పరిపాలనాపరమైన అడ్డంకులు, యుటిలిటీ బదిలీ, నిధుల కొరత కారణంగా నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న బాచుపల్లి ప్రాంతంలో కనెక్టివిటీని పెంచడానికి ప్రారంభించబడిన ఈ ప్రాజెక్ట్ పూర్తవ్వడానికి చాలా

మిగతా 2లో



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

త్రీమెన్ కమిటీ నివేదికను అధ్యయనం చేశాం

డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క



ఉద్యోగుల సమస్యలపై గురువారం కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని, దీనిపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి కేబినెట్‌కు నివేదించి పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు.

2

## జులైలో వర్షాకాల సమావేశాలు

ఆపరేషన్ సిందూర్‌పై చర్చ



2

పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది.

## ఆస్పత్రులలో నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తాత్కలిక పద్దతిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్లను నియమించండి

సౌకర్యాలపై మంత్రి దామోదర రాజ నర్సింహ సమీక్ష

శానిటైజేషన్‌పై ప్రత్యేక దృష్టి



ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉత్పత్తి జనరేటర్‌ల పనితీరు వాటి సామర్థ్యంపై చర్చించారు,

2

## జులై 21 వర్షాకాల సమావేశాలు..

**ఢిల్లీ జూన్4** పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఈ సమావేశాల్లో పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై చర్చించనున్నట్లు తెలిసింది. అంతేకాదు 23 రోజుల పాటూ జరిగే ఈ సమావేశాల్లో కీలకమైన బిల్లులను కూడా కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతులపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## నేడే కేబినెట్ మీటింగ్

హైదరాబాద్: పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, వానాకాలం సాగు తదితర అంశాలపై కేబినెట్? చర్చించనుంది. రాజీవ్ యువ వికాసం పథకంలో ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావించగా, అంచనాలకు మించి సుమారు పదహారున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు కేటగిరి లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన ప్రారంభించాలని భావించినప్పటిక గందరగోళం తలెత్తే అవకాశం ఉన్నందున వాయిదా వేశారు. మరికొంతమందికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చించే అవకాశం ఉంది.¯ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నియోజకవర్గానికి 3,500 ఇల్లు మొదటి విడతలో ఇచ్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే సుమారు రెండున్నర లక్షల మంది మంజూరు పత్రాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, ఇటుక, స్టీలు ఇతర నిర్మాణ సామాగ్రిని అందుబాటులో చౌక ధరలకు అందించే అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలు, ఇతర అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వానకాలం సాగు సన్నద్ధత, రైతు భరోసాపై చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో హ్యామ్ పద్ధతిలో రోడ్ల నిర్మాణంపై చర్చించే అవకాశం ఉంది.

## ఆస్పత్రులలో నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు

హైదరాబాద్: ప్రపభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉత్పత్తి జనరేటర్‌ల పనితీరు వాటి సామర్థ్యంపై చర్చించారు, రాష్ట్రవ్యాప్తంగా జనరేటర్ సౌకర్యం లేని ఆసుపత్రుల్లో ఆటోమేటెడ్ జనరేటర్‌లను సమకూర్చుకోవడానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని సచివాలయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరం విద్యుత్తు సరఫరాపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో విద్యుత్ నిర్వహణ కోసం తాత్కాలిక పద్ధతిలో ఎలక్ట్రికల్ ఇంజినీర్‌లను నియమించుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యాలతో పాటు కొవిడ్ టెస్ట్ కిట్స్‌లను, అవసరమైన మందులను కొనుగోలు చేయాలని టీజీఎమ్ఎస్ఐడీసీ అధికారులను మంత్రి ఆదేశించారు. మందుల కొరత లేకుండా అవసరమైన మందులను కొనుగోలు చేయాల న్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం..

### తొక్కిసలాట ఘటనపై కిషన్ రెడ్డి

**బెంగళూరు**



చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

# ఆరోగ్యకేంద్రాలకు అనారోగ్యం

పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు నిరంతరం నాణ్యమైన వైద్యసేవలందించాయి. కానీ నేడు అవన్నీ సిబ్బంది కొరతతో స్వాగతం పలుకుతున్నాయి. హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలో మొత్తం 85 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో కేవలం 45 మంది మెడికల్ అధికారులే ఉండటం గమనార్హం. ఎనిమిది నెలల కిందట జరిగిన బదిలీల్లో హైదరాబాద్ జిల్లాలోని 40 మంది మెడికల్ అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇక్కడి నుంచి బదిలీ చేసిన రాష్ట్ర సర్కార్ బదిలీ కారణంగా ఏర్పడ్డ ఖాళీలను నింపడంలో నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నది. ఈ కారణంగా ప్రస్తుతం ఒక్కో మెడికల్ అధికారి వారంలో మూడురోజులు విధులు నిర్వహిస్తున్న కేంద్రంలో, మరో మూడు రోజులు మెడికల్ అధికారి లేని సెంటర్‌కు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. దీని కారణంగా మెడికల్ అధికారులు అధిక పని ఒత్తిడికి గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి యూపీహెచ్‌సీలో కనీసం ఒక మెడికల్ అధికారి, ఒక ఫార్మసిస్ట్, ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఏఎన్ఎంలు విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లాలో కీలకమైన మెడికల్ అధికారి పోస్టులే ఖాళీగా ఉన్నాయి. రోగి ఆరోగ్య పర్యవేక్షణలో మెడికల్ అధికారి పాత్ర కీలకం. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, సాధారణ జ్వరం నుంచి వ్యాధి నిర్ధారణ వరకు పలు సమస్యలకు మందులు సూచించడం, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం వంటి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం, చిన్న చిన్న గాయాలకు చికిత్సలందించడం, పోషకాహారం, వ్యాధి నివారణపై సలహాలు అందించడంతో పాటు ఇతర సిబ్బందిని ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. సంబంధిత సెంటర్‌లో మెడికల్ అధికారి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల ఆ సెంటర్‌లో సరైన పర్యవేక్షణ కూడా కరవైపోతున్నది. రోగాలబారిన పడి వైద్య పరీక్షల కోసమని యూపీహెచ్‌సీలకు వచ్చే రోగులు మెడికల్ అధికారి లేకపోవడంతో సరైన వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారు. ఏఎన్ఎంలు ఇచ్చే మాత్రలు తీసుకొని నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఖాళీలను భర్తీ చేయాల్సిన రాష్ట్ర సర్కార్ నేటికి చర్యలు చేపట్టని కారణంగా పేదవాడు ప్రభుత్వ వైద్యమంటే వెనకడుగు వేస్తున్న వైనం నెలకొంది. తమ ప్రాంతంలో ఉన్న యూపీహెచ్‌సీలో ఖాళీలను భర్తీ చేయాలంటూ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నో అడ్డంకులు

సమయమే తీసుకునేలా ఉంది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతోందని, ఆఫీసులకు వెళ్లాలన్నా, రావాలన్నా చాలా సమయం తీసుకుంటూ ఉందని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ భరించలేని విధంగా మారిపోయిందని, ఫ్లైఓవర్ పూర్తవ్వడం కోసం సంవత్సరాలుగా వేచి ఉన్నామని నిజాంపేట నివాసితులు చెబుతున్నారు. ఫ్లై ఓవర్ పని నిర్మాణం చాలా నెమ్మదిగా సాగుతూ ఉందని, ఎప్పటికీ అంతం కానిదిగా అనిపిస్తుందని స్థానిక మెకానిక్ శివ అన్నారు. ఎన్నికల కారణంగా కూడా నిర్మాణం ఆలస్యమైందని, ఇకనైనా వేగంగా పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీ ఉద్యోగి విష్ణు చెప్పారు. బాచుపల్లి, మల్లంపేట, నిజాంపేట ప్రాంతాల ప్రయాణికులు రద్దీ సమయాల్లో ప్రయాణ సమయం చాలా ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇరుకైన మల్లింపులు, కొన్ని సార్లు వాహనాలు బ్రేక్‌డౌన్ అవ్వడం సమస్యను మరింత తీవ్రం చేస్తుంటాయి. నిర్మాణ స్థలంలోని చాలా చోట్ల సరైన బారికేడ్లు, సూచికలు లేవని తెలుస్తోంది. ఇక జాప్యానికి ప్రధాన కారణం భూసేకరణ అని కూడా స్థానికులు చెప్పారు. అందుకోసమే రెండు సంవత్సరాలకు పైగా సమయం పట్టిందని, అలైన్‌మెంట్‌లోని అనేక ఆస్తులకు క్లియరెన్స్ అవసరం ఉండడంతో సుదీర్ఘమైన చట్టపరమైన ఫార్మాలిటీలు నిర్మాణ సమయాన్ని పొడిగించాయి. నీటి పైపులైన్ల పనులకు కూడా మరో మూడు నెలలు సమయం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కారణంగా విద్యుత్ స్తంభాల తరలింపు మరింత వాయిదా పడింది. ఈ దశలో విద్యుత్తు అంతరాయం ఎన్నికల కార్యకలాపాలకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఎన్నికల సీజన్ లో విద్యుత్ మౌలిక సదుపాయాలను పట్టించుకోకపోవడంతో పనులు మరింత ఆలస్యమయ్యాయి. ఇలా ఎన్నో కారణాల వలన బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తవ్వడం ఆలస్యమవుతూనే వస్తోంది.

## జనగణన, కులగణనకు నోటిఫికేషన్

ఢిల్లీ: 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ప్రకారం ప్రతి పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తుంటారు. 2027లో జనగణనతో పాటే కులగణన నిర్వహిస్తారు. జాతీయ జనాభా లెక్కల ప్రక్రియలో కులాల గణనను భాగంగా చేయడం ఇదే తొలిసారి. కులగణన సమాచారం ఆధారంగా భారత ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను తీసుకోవచ్చని రాజకీయ పార్టీలు, పలు రాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయి. ఆ మేరకు ప్రభుత్వ విధానపరమైన ప్రణాళికలను, సంక్షేమ కార్యక్రమాలను రూపొందించొచ్చని సూచించాయి. ఈ నేపథ్యంలో జనగణనతో పాటే కులగణన నిర్వహణకు అంగీకారం తెలుపుతూ కేంద్ర సర్కారు నుంచి ప్రకటన వెలువడింది. 2027లో జనగణన ప్రక్రియ పూర్తయ్యాక ఆ సమాచారం ఆధారంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేసే అవకాశం ఉంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను కొత్త జనసంఖ్యకు అనుగుణంగా అప్‌డేట్ చేస్తారు. దీంతో వివిధ రాష్ట్రాల్లోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యలోనూ మార్పు రానుంది. ప్రతి ఎంపీ లేదా ఎమ్మెల్యే దాదాపు ఒకే సంఖ్యలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించేలా ఈ మార్పులు జరుగుతాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతీ జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. కానీ 1976 నుంచి ఈ ప్రక్రియను ఆపేశారు. దీనికి కారణం అప్పట్లో భారత ప్రభుత్వం జనాభా నియంత్రణను ప్రోత్సహించాలని భావించింది. అధిక జనన రేటు కలిగిన రాష్ట్రాలు ఎక్కువగా ఉత్తరాదిలో ఉన్నాయి. జనాభాను నియంత్రణలో ఉంచిన దక్షిణాది రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాలు ఎక్కువ లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను పొందకుండా నిరోధించాలని నాటి కేంద్ర సర్కారు కోరుకుంది. ఈసారి నియోజకవర్గాల పునర్విభజనలో తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లాంటి దక్షిణాది రాష్ట్రాలు 26 లోక్‌సభ సీట్లను కోల్పోతాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇక ఇదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో మరో 31 లోక్‌సభ సీట్లు పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. అత్యధిక జనాభా ఉన్నందున ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతున్నాయి. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రం భారతదేశ జనాభాలో 2.8% మాత్రమే ఉన్నప్పటికీ జాతీయ జీడీపీకి 5.2 శాతం అందిస్తోంది. రాష్ట్రాలను కేవలం జనాభా సంఖ్యపరంగా కాకుండా ఆర్థిక సహకారం, అభివృద్ధిపరంగానూ పరిగణించాలని వివిధ పార్టీలు కోరుతున్నాయి.

## విజయోత్సవంలో విషాదం

**బెంగళూరు జూన్4**, ఐపీఎల్-2025 కప్‌ను గెలుచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ విజయోత్సవాలు విషాదాంతమయ్యాయి. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్దకు అభిమానులు బారీగా తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 10 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 37 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఏకంగా 18 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత ఆర్సీబీ జట్టు ఐపీఎల్ కప్పు గెలిచింది. ఇవాళ ఆ జట్టు అహ్మదాబాద్ నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు చేరుకుంది. నగరంలోని చిన్నస్వామి స్టేడియంలో సంబురాలకు ఏర్పాట్లు చేశారు. ఈ సంబురాల్లో పాల్గొనేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కొందరు బారికేడ్లను, పోలీసులను తోసుకుని స్టేడియం వైపు దూసుకెళ్లారు. దాంతో వారిని అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేశారు. ఈ క్రమంలో అభిమానులు గుంపులు గుంపులుగా స్టేడియంలోకి పరుగులు తీశారు. దాంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో 37 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

## తప్పు మాదె క్షమించండి..

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాటపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ క్షమాపణలు చెప్పారు. ఆర్సీబీ అభిమానులు బారీగా తరలిరావడంతో అదుపు చేయలేకపోయామని, వైఫల్యం తమదేనని ఆయన చెప్పారు. మరోవైపు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య క్షతగాత్రులు చికిత్స పొందుతున్న బౌరింగ్ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధిలందరికీ సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కాగా ఐపీఎల్-2025 కప్పు గెలిచిన ఆర్సీబీ ఆటగాళ్లు ఇవాళ బెంగళూరుకు చేరుకున్నారు. దాంతో కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి సన్మానం చేసేందుకు చిన్నస్వామి స్టేడియంలో ఏర్పాట్లు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దాంతో వారిని అదుపుచేయడం అక్కడున్న పోలీసులకు సాధ్యంకాలేదు. అభిమానులు బారికేడ్‌లను తోసుకుని స్టేడియంలోకి పరుగులు తీశారు. దాంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. దాదాపు 50 మంది గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.


## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

హైదరాబాద్ : ఉద్యోగుల సమస్యలపై గురువారం కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని, దీనిపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి కేబినెట్‌కు నివేదించి పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బా ధ్యత, సానుకూలంగా స్పం దించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని ఆయన తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమా ర్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన స మాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సం వత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గు రువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తె లిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభు త్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అం దించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సి నవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరిం చారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా ముందుకు పోవాలన్న సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి


బండ చర్లపల్లి గ్రామానికి చెందిన లిఖిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా,జూన్ 05: సిద్దిపేట నియోజకవర్గం, సిద్దిపేట రూరల్ మండలం బండ చర్లపల్లి గ్రామానికి చెందిన కీ శే మాడిశెట్టి రాజు కూతురు లిఖిత వివాహ కార్యక్రమానికి బుధవారం వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు వారితోపాటు వంగ రాజేశ్వర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

మనప్రజాప్రతినిధి// నంగునూరు,జూన్ సిద్దిపేట నియోజకవర్గం,నంగునూరు మండలం రాజుపేట గ్రామానికి చెందిన గోవిందారం రాజేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వంగ రాజేశ్వర్ రెడ్డి, తదనంతరం స్థానికులతో మాట్లాడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వంగ రాజేశ్వర్ రెడ్డి సేన నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



-రాజేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వంగ రాజేశ్వర్ రెడ్డి

## రంగదాంపల్లి లో నూతన జంటను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట అర్బన్,(మనప్రజాప్రతినిధి)జూన్, 05:-దొరగాల్ల రాజేంద్రప్రసాద్ యాదవ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేట జిల్లా రంగదాంపల్లి గ్రామానికి చెందిన దొరగాల్ల రాజేంద్రప్రసాద్ యాదవ్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి అభిమానులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:మేడ్చల్ నియోజకవర్గం, తూంకుంట మున్సిపాలిటీ, మొగుళ్ళ వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఉత్తర్వుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పట్టాలను లబ్ధిదారులకు అందించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ . ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ , తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి , మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసిన బక్రీచెప్యాల గ్రామ ప్రజలు

సిద్దిపేట నియోజకవర్గం, :సిద్దిపేట అర్బన్ మండలం బక్రీచెప్యాల గ్రామ ప్రజలు వంగ రాజేశ్వర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వంగ రాజేశ్వర్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## 100 రోజుల యాక్షన్ ప్లాన్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ : మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మునిసిపల్ పరిధిలోని పలు డివిజన్ల యందు డ్రైనేజ్ శుభ్రం చేయుట మరియు వీధి కుక్కలను పట్టుట మరియు జవహర్ నగర్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయుట మొదలగు పనులు చేయుటకు గాను కమీషనర్ ఎన్ వసంత మహిళా సంఘాల వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఇ మాధవ చారి, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహంకాళీ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**

**-మహంకాళీ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి**

**-శ్రీ మహంకాళీ దేవి వార్షికోత్సవ సహిత శిఖర గణపతి ప్రతిష్ట మహోత్సవనికి 50,000 రూపాయల విరాళం ఇచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డి**

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు**



మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట రూరల్,జూన్, 05:సిద్ధిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో బుదవారం రోజున రెడ్డి కులస్థుల ఆరాధ్య దైవమైన మహంకాళీ తల్లి వార్షికోత్సవం సహిత శిఖర గణపతి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఈ రోజు శిఖర కలశం,గణపతి విగ్రహం గణపతి పూజ,ఊరేగింపు మొదలగు పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెద్దలింగారెడ్డిపల్లి రెడ్డి సంఘం వారు వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య గారికి ఘనంగా స్వాగతం పలికారు. మహంకాళీ తల్లి ఊరేగింపు లో పాల్గొని అమ్మవారిని నీ దర్శించుకోనీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మహంకాళీ దేవి వార్షికోత్సవ సహిత శిఖర గణపతి ప్రతిష్ఠా మహోత్సవంలో నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉంది. నా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఏది ఏమైనా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ నేను మహాకాళి దేవి దీవనలతో ముందు ఉంటానని తెలిపారు.50,000 రూపాయల విరాళం ఇచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య గారికి రెడ్డి సంఘం కులస్తులు ధన్యవాదములు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ రెడ్డి,భాను రెడ్డి ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు





# మలబార్ గోల్డ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా: మేడ్చల్ జిల్లా కాప్రా పరిధిలో డిఆర్ ఏఎస్ రావు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మల్బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ ప్రారంభోత్సవం నకు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శిరీష సోమశేఖర్ రెడ్డి గారితో కలసీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**-జిల్లా సరిహద్దుల్లో పకడ్బందీగా చెక్ పోస్ట్ లు ఏర్పాటు**

**-జిల్లా ఇంచార్జి ఎస్పి రాజేష్ చంద్ర**



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా: జున్ 04: జిల్లాలో పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ. పశువుల రవాణా విషయంలో వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మెదక్ జిల్లా ఇంచార్జి ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ మెదక్ జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చెక్ పోస్టులో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పశువులను రవాణాచేసి ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను కుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించాడు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పాడు.ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద అక్రమ రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు.అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లాలో అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్ నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

# భూభారతిలో సమస్యలు పరిష్కరించాలి



మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 04: జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్. మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్, బుధవారం మాసాయిపేట మండలంలో లింగారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి భూ భారతి సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు.సదస్సు లో ప్రతి ఒక్కరూ అందించిన దరఖాస్తును పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. రైతుల సమస్యలను ముందుగా అర్ధం చేసుకోవాలన్నారు.హెల్ప్ డెస్క్ సహకారంతో దరఖాస్తులను ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేసి వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల వేధింపులు

వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 04: టాటా స్టార్టింగ్ బంధన్ ప్రైవేట్ బ్యాంకు బాధితురాలు అనారోగ్యంతో ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతుందని దీనికి కారణమైన ప్రైవేట్ బ్యాంకులపై చర్యలు తీసుకొని కారణమైన అధికారులపై కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. బేగం అనే మహిళ టాటా స్టార్టింగ్ బంధన్ బ్యాంకుల వద్ద అప్పు తీసుకుని నెలనెలా సక్రమంగానే చెల్లిస్తుంది ఈ మధ్యకాలంలో ఆమెకు అనారోగ్యం కారణంగా ఒక నెల ఈఎంఐ చెల్లించకపోవడంతో ఆమె ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆమె ను అసభ్య పదజాలంతో దూషిస్తూ నీవు అప్పు కట్ట లేకపోతే నీవు చచ్చిపోతే ఇన్సూరెన్స్ వస్తుందని అది కంపెనీకి యాడ్ అవుతుందని నీవు సచ్చి అయినా సరే అప్పు కట్టాలని వేధించడంతో ఆమె మానసిక వేదనతో అవమానం తట్టుకోలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సిబ్బందిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని దండు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రైవేటు బ్యాంకుల్లో ఆగడాలకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేంసూర్ మండల నాయకులు కిన్నెర మారయ్య, సంతోష్ ,జాకీర్ తదితరులు పాల్గొన్నారు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

గురువారం జూన్ 5 2025



# భూభారత్ రెవెన్యూ సదస్సులు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విజయేందర్ రెడ్డి అన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు.ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



మనప్రజాప్రతినిధి//మెదక్ జున్ 04: –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. రైతులు నష్టపోయే విధంగా నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులు విక్రయించిన ఎడల డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. బుధవారం మెదక్ జిల్లా శంకరంపేట్ మండలం గవ్వలపల్లి ఎక్స్ రోడ్లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై



ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతుల. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పచ్చిరొట్ట విత్తనాలు అవసరానికి అనుగుణంగా అందుబాటులో ఉంచుతున్నామన్నారు.రైతులు విత్తనాలు కొనేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వ్యవసాయ, పోలీస్ సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పదవి ఇవ్వాలి! అద్దంకి దయాకర్ కు



మనప్రజాప్రతినిది//నపత్రిక,చేర్యాల: –పిల్లి సుధాకర్ రాష్ట్ర అద్యక్షులు జాతీయ మాలమహానాడు తెలంగాణ ఉద్యమకారుడు, కష్ట కాలంలో కాంగ్రేస్ పార్టీకి అండగా ఉన్నవాడు అద్దంకి దయాకర్ కు మంత్రిపదవి ఇవ్వాలి మండలి నుండీ కూడా ఒక్క మంత్రి లేకపోవడం కాంగ్రేస్ ప్రభుత్వానికి అండగా నిలబడే అద్దంకి కి ఇవ్వడం ఎంతో అవసరం ముప్పై ఏళ్ళుగా రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న సామాజిక ఉద్యమనేత అద్దంకి దయాకర్,అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే వ్యక్తి దళిత కోణంలో కాదు ఉద్యమకోటాలో అద్దంకి దయాకర్ కు మంత్రి పదవి ఇచ్చి ఉద్యమకారుల గౌరవాన్ని నిలబెట్టాలి,సిద్దిపేట జిల్లా చేర్యాలలో మాలమహానాడు నేతలతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మేడిపల్లి నరసింహ,జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల భాస్కర్, డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం వెంకటేష్, మద్దూరు మండల అధ్యక్షులు బొప్పే నాగయ్య, భైరి హరి ,నీరటి రాజలింగం, చేర్యాల మండల నాయకులు మేడిపల్లి చందు,తదితరులు పాల్గొన్నారు.

# సరసమైన ధరలకు స్టీల్ సిమెంట్




మనప్రజాప్రతినిధి//దినపత్రిక జూన్ 04:–వినియోగదారులకు సరసమైన ధరలకు స్టీల్ సిమెంట్ సరఫరా చేయాలని. –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.మెదక్,శంకరంపేట మండల కేంద్రంలో ప్రైవేట్ స్టీల్ సిమెంట్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం మార్కెట్లో సిమెంట్ స్టీల్ ధరలు, నాణ్యత, వ్యాపార లావాదేవీలు మార్కెటింగ్ సంబంధిత విషయాలను షాప్ యజమాని నీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.వినియోగదారులను స్టీల్ సిమెంట్ మోసం చేసే విధంగా అధిక ధరలకువిక్రయాల జరపవద్దని సిమెంట్ షాపు యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్ షాప్ యజమాని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న మేనేజర్

**-దుర్గాప్రసాద్ రావు కు సన్మానం : ఐఎన్టీయూసీ**

**-సన్మానిస్తున్న ఐఎన్టీయూసీ నాయకులు....**



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 04: సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ దుర్గాప్రసాద్ రావు బదిలీపై క్వాలిటీ కొత్తగూడెం రీజియన్ ( కార్పొరేట్ ) ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ మేనేజర్ దుర్గాప్రసాద రావు గారు సుమారు ఎనిమిది సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇన్చార్జిగా , సేఫ్టీ ఆఫీసర్ గా ప్రస్తుతం ఆపరేషన్ మేనేజర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి , ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. ఉద్యోగులతో కలిసిమెలిసి , వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇంచార్జి నుండి ఆపరేషన్ మేనేజర్ గా ప్రమోషన్ వచ్చినప్పటికీ ఉద్యోగులతో కలిసి సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషి చేసేవారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. పనుల పట్ల నిబద్ధత , అంకితభావం ఓర్పు , నేర్పు , క్రమశిక్షణ , నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి , కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐ వి రెడ్డి , సురేష్ , కమిటీ నాయకులు రఫీ , కిషన్ రావు , తిరుమల రావు , రమేష్ , మున్వర్ ఖాన్ , రాము , లక్ష్మణ్ , మురళి , కట్ట కృష్ణ , లింగమూర్తి , రాజశేఖర్ , శేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# బంగారమ్మ ఆలయంలో బీజేపీ నాయకుల పూజలు



మనప్రజాప్రతినిది//మసాయి పెట్/చేగుంట జూన్ 4:మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలుపొంది సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మండలంలోని కాళ్లకల్ బంగారమ్మ దేవాలయంలో బిజెపి నాయకుడు పురం మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ల సహాయ , సహకారాలతో ఎంపీ రఘునందన్ రావు మెదక్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. ప్రతిరోజు, ప్రతిక్షణం, నిరంతరంగా ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూనే పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎంపీ రఘునందన్ రావు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరేందర్ చారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, నాయకులు ఎర్రోళ్ల కృష్ణ, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారూ.

# గంజాయి కలకలం



మనప్రజాప్రతినిధి//చేర్యాల జనగామ,:గంజాయి కేసులో ముగ్గురి నిందితులను అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు100 గ్రాముల గంజాయి స్వాధీనం చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ నిందితుల వివరాలు. వెల్లడించారు.సింగసారం మహేష్ తండ్రి మల్లేశం, కొమురవెల్లి,రంగు రాజు తండ్రి లక్ష్మీనారాయణ, నివాసం కొమురవెల్లి.సార్ల నవీన్ తండ్రి కనకయ్య, నివాసం కొమురవెల్లి. బుధవారం ఉదయం పై ముగ్గురు నిందితులు రాంపూర్ గ్రామ శివారులో గంజాయి విక్రయిస్తు తాగుతున్నారని నమ్మదగిన సమాచారము రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెల్లి రైడ్ చేయగా పై ముగ్గురు నిందితులను గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకొని వారిని విచారించగా హైదరాబాద్, దూల్ పేట, గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని వచ్చినామని తెలిపినారు. వారి వద్ద నుండి వంద గ్రాముల గంజాయి ప్యాకెట్లను మరియు మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ గ్రామాలలో మరియు హోటళ్లల్లో కల్లు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ వంద, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నిరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్జకుంట వాగు వద్ద చెక్ పోస్ట్ తనిఖీ



మనప్రజాప్రతినిధి// చేర్యాల, జనగామ: -శాంతిభద్రతలకు విగాథం కలగకుండా పండగ చేసుకోవాలి. ఏసిపి సదానందం బక్రీద్ పండుగ సందర్భంగా చేర్యాల సర్కిల్ పరిధిలోని గుర్జకుంట వాగు సమీపంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును తనిఖీ చేసిన హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలని తెలిపారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. పశువుల అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ ఎవరైనా పశువులు రవాణా చేస్తూ ఉంటే వెటర్నరీ డాక్టర్ కి సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్ తదితర డాక్యుమెంట్స్ ను తనిఖీ చేయాలని సూచించారు లేని పక్షంలో సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పశువులు అక్రమ రవాణా జరగకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ ఎల్ శ్రీను, ఎస్సై నిరేష్, పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు

# రద్దు చేసిన భూములకు పట్టాలు

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**
**-భూభారతి సదస్సులో సిపిఐ ఆధ్వర్యంలో వినతి**



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల,జనగామ:చేర్యాల : పోతిరెడ్డిపల్లి గ్రామంలో దళితులకు కేటాయించిన పట్టా భూములను పునరుద్ధరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో దళితులతో కలిసి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రెండు వేల రెండవ సంవత్సరంలో వెనుకబడిన తరగతులైన దళితులకు కడవెరుగు రెవెన్యూ పరిధిలోని పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దళితులకు నాలుగు వందల యాభైమూడు సర్వే నెంబరులో ఒక్కొక్కరికి ఎకరం చొప్పున 70 ఎకరాల భూమిలో 70 మందికి పట్టాలు ఇచ్చి పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. నాటి నుంచి భూములు చదును చేసి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత భూములను గుంజుకొని పట్టాలను రద్దు చేయడంతోపాటు ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నిరుపేదలైన దళితులకు ఇచ్చిన వ్యవసాయ భూముల పట్టాలను పునరుద్ధరించాలని నిరుపేద దళితులకు తిరిగి భూములు అప్పగించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఐలయ్య స్పందించి ఉన్నతాధికారులకు పూర్తి నివేదిక అందజేసి న్యాయం జరిగేటట్లు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు జంగిలి యాదగిరి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యురాలు పొన్నబోయిన మమత, కొక్కొండ బాలవ్వ, దుబ్బాక కలవ్వ, కొక్కొండ మల్లమ్మ, లింగంపల్లి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 04: చేగుంట మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో మెదక్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత మాట్లాడుతూ రేపటి మంత్రివర్గ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యల గురించి చర్చించాలని, తక్షణమే బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను, జిపిఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించి అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలం వేతనం వెంటనే చెల్లించాలని, జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను బడిబాట తర్వాత నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మహిళా నాయకులు స్వప్న శ్రీ, అర్చన, సంగీత, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సును పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు,జిల్లాకలెక్టర్ ఆదేశాను సారం చేగుంట మండల్,వల్లభాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేశ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతుల దరఖాస్తులను పరిశీలించినారు. ఎక్కువ దరఖాస్తులు ప్రభుత్వ భూముల కొనుగోలుకు సంబంధించి ఉండడంతో అర్జిదారులతో ముచ్చటించారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల కొనుగోలు,అమ్మకాలు జరుగరాదని, ఇట్టి దరఖాస్తుల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ప్రభుత్వ తదుపరి ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు.ఒక రైతు కుటుంబ భూ వివాదం ను చెప్పగా, కుటుంబ సభ్యులతో రాజి మార్గమే, రాజ మార్గమని, అలా కుదరని పక్షంలో రెవెన్యూ శాఖ తరుపున మేము ప్రయత్నం చేస్తామని , అలా కూడా కుదరని పక్షంలో సివిల్ కోర్టు కు ఆశ్రయించవలసిందిగా తెలిపారు. రైతులు తమ భూసమస్యల పరిష్కారం కోసం అర్జీలను సమర్పించినట్లయితే, ఇట్టి అర్జీలను పరిశీలించి, నిబంధనల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు జయభారత్ రెడ్డి , సంతోష్,మండల సర్వేయర్ రవీందర్, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ భూమేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి సువర్ణ ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ కట్టను ఖాళీ చేయండి

గుంటూరు, వడ్లమూడి జూన్ 4 (మన ప్రజా ప్రతినిధి) : గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి అప్పాపురం కాలువ కట్టపై ఆక్రమణలను రెవెన్యూ, ఇరిగేషన్,పోలీస్,విద్యుత్, పంచాయతీ శాఖల అధికారులు బుధవారం సంయుక్తంగా పరిశీలించారు. అప్పాపురం కాలువ కట్ట ఆక్రమించుకొని అక్కడే జీవనం సాగిస్తున్న వారికి గతంలోనే ఇళ్ల పట్టాలు మంజూరు అయినా నేపథ్యంలో ఇంటి నిర్మాణం చేపడతామని హౌసింగ్ ఏఈ ఆక్రమణదారులకు భరోసా ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ పరిధిలోని అప్పాపురం కాలుకట్టను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని కాలువ కట్టను ఖాళీ చేయాలని ఆక్రమణదారులకు అన్ని శాఖల అధికారులు ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకటన చేశారు. కాలువ కట్ట పరిశీలించిన వారిలో తాసిల్దార్ శ్రీనివాస శర్మ, ఎస్సై వెంకటకృష్ణ, సర్వేర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



# పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు

**●నిరుపేద వారి చిరకాల స్వప్నం సాకారం దిశగా ఇందిరమ్మ ఇండ్లు**

**●ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వం**

**●ఎదవారికీ అండగా నిలబడిన ప్రజా ప్రభుత్వం**

**●శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు**

**●మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం?**

**●ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా నగదు జమ**

**●లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. కోటి 36 లక్షల సాయం జమ**

**●ఆనందం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**

**●ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్?**





మనప్రజాప్రతినిధి//రాజన్నజిల్లా జూన్ - 04:పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు ఈ చిరకాల స్వప్నం సాకారం దిశగా ప్రజా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేగంగా పడుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందిస్తోంది ప్రభుత్వం. మొదటి దఫాలో ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో రూ. కోటికి పైగా మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది.ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఈ కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందు తుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం



ద్యావ సూర్యమ్మ . వెంకటాంపల్లి వేములవాడ రూరల్ మండలము

పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.**నిర్మాణాలకు ఇసుక ఉచితం:**ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సిమెంటు, స్టీల్ ధరలు తగ్గించాలని ఆయా కంపెనీల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. దీంతో లబ్దిదారుల నిర్మాణ ఖర్చు మరింత తగ్గనుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.**11 మండలాల్లో మోడల్ హౌస్ లు :**రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం, గదులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుగా జిల్లాలోని ఆయా చోట్ల మోడల్ హౌస్ లు నిర్మించాలని ఆదేశాలు జారీ చేసింది.జిల్లాలోని 11 మండలాల్లో మోడల్ నిర్మాణాలను మొదలు పెట్టారు గృహ నిర్మాణ శాఖా అధికారులు. ఆయా ఇండ్లు తుది దశకు చేరుకున్నాయి. **రూ. కోటి 36 లక్షలకు పైగా సాయం మంజూరు :**జిల్లాకు మొదటి విడుత కింద 1061 ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి అయింది. వీటిలో బేస్మెట్ లెవెల్ లో 105, రూఫ్ లెవెల్ లో 31లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కుంటున్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ఎవరి ప్రమేయం లేకుండా జమ చేసింది.**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్..:**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7828 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్-1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్-1,2లో 805 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఇటీవల కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను అభినందించారు. **రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంతో ..:**కత్తెర లక్ష్మి, 8వ వార్డ్ పెద్దూర్, సిరిసిల్ల మున్సిపాలిటీ.చాలా ఏండ్లుగా సొంత ఇల్లు కట్టుకోవాలి అనేది చూస్తున్న. మాకు రేకుల ఇల్లు ఉండేది. ఇల్లు కట్టుకునే పరిస్థితి లేక ఆగినం. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయంతో నేను ఇల్లు కట్టుకుంటున్న. బేస్మెంట్ కట్టిన రూ. లక్ష రూపా యలు నా బ్యాంక్ ఖాతాలో పడ్డయి. సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు కృతజ్ఞతలు.

**రెండు లక్షలు పడ్డయి..:**ద్యావ సూర్యమ్మ, వెంకటాంపల్లి, వేములవాడ మండలం.నా గూనల ఇల్లు కూలింది. మస్తు ఇబ్బంది పడ్డం. శీనన్నను కలిసి ఇల్లు అడిగినం. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించిండు. ముగ్గు పోసి.. కట్టుకుంటున్న. బేస్ మీట్ అయి, గోడలు లేసినయి. నా బ్యాంక్ అకౌంట్ల రెండు లక్షల రూపాయలు పడ్డయి. నా ఇల్లు కట్టుకునేందుకు సాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు.**పైరవీ అవసరం లేదు..:**- సందీప్ కుమార్ ఝూ, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరి పైరవీ అవసరం లేదు. నాలుగు దశల్లో లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమవుతుంది. వీటి కోసం ఎవరినీ సంప్రదించవద్దు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు పూర్తి సహకారం అందిస్తాము. ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకుని రానున్న దసరా దీపావళి పండుగలను నూతన గృహాలలో జరుపుకోవాలని లబ్ధిదారులను కోరుతున్నాను



కత్తెర లక్ష్మి , 8 వార్డు పెద్దూర్ సిరిసిల్ల మున్సిపాలిటి

**ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి :**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలి. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఇటీవల పర్యటనలో జిల్లాకు అదనంగా 1750 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. దీంతో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే అవకాశం వచ్చింది